www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 119 | మంగళవారం | 25, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




## ట్రిలియన్ డాలర్ల జీడీపీ

# తెలంగాణ లక్ష్యం

- చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్
- ఆమ్ జెన్ కార్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి24(వార్త వేదిక సూర్య):** అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్ జెన్ హైదరాబాద్‌లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించింది. సోమవారం హైదరాబాద్‌లో హైటెక్ సిటీ సమీపంలోని అమ్జెన్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఔషధాల శ్రేణిని మరింత సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు అమ్జెన్ హైదరాబాద్లో ఈ కొత్త సెంటర్ నెలకొల్పింది. ఏఐ, డేటా సైన్స్ డిజిటల్ సామర్థ్యాలతో ఇన్నోవేషన్ సైట్ గా దీన్ని అభివృద్ధి చేస్తోంది. 2025 నాటికి $200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెడుతుంది. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులకు ప్రణాళిక చేస్తోంది. దీంతో బయో ఫార్మా రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

ఈ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..అమ్జెన్ కార్యకలాపాల మిగతా 2లో..




## బీజేపీని బొందపెడితేనే తెలంగాణకు

# నిధులు వస్తాయ్

- గెలుస్తామని బీరాలు పలుకుతున్నవాళ్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు?
- వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర వాళ్లది
- బీసీ అయిన బండిసంజయ్ ఉన్న పార్టీ అధ్యక్ష పదవిని కిషన్ రెడ్డి తీసుకుండు
- ఓట్లు అడిగే అర్హత సంజయ్, కిషన్ రెడ్డికి లేదు
- కరీంనగర్‌లో ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కరీంనగర్, ఫిబ్రవరి24(వార్త వేదిక సూర్య):**

కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియమ్మ మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. పీవీ నరసింహారావు లాంటి ఎంతోమందిని అందించిన ఘనత ఈ గడ్డకు ఉంది. ఈ గడ్డ రాజకీయ చైతన్యానికి మారుపేరు.

కరీంనగర్ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత జీవన్ రెడ్డిది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని బీఆరెస్ నేతలు కేసీఆర్, హరీష్, కేటీఆర్ పిలుపునిస్తున్నారు. ఎవరైనా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఇతర పార్టీ అభ్యర్థులను ఓడించాలని ప్రచారం చేస్తారు. కానీ.. ఏ అభ్యర్థిని గెలిపించేందుకు కాంగ్రెస్‌ను ఓడించాలని కెసిఆర్, హరీష్, కేటీఆర్ చెబుతున్నారు? మీ అభ్యర్థి ఎవరు అని మేం ప్రశ్నిస్తున్నాం. కేసీఆర్‌ను ఈ వేదికగా సూటిగా ప్రశ్నిస్తున్నా. మీ కుటుంబ సభ్యులు, మీ పార్టీ నేతలు ఓట్లు ఎవరికి వేయాలని మీరు ప్రచారం చేస్తున్నారు. బీఅరెస్ బీజేపీ చీకటి ఒప్పందంలో భాగంగానే కాంగ్రెస్ ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీలో సాగిలపడుతున్నారు. ఉప ఎన్నికలు వస్తే గెలుస్తామని బీరాలు పలుకుతున్నవాళ్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు? ప్రజాస్వామికవాదులు ఆలోచన చేయండి.

35 వేల మంది టీచర్ల బదిలీలు, 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు ఏడాదిలో చేసింది నిజమైతే కాంగ్రెస్ కు ఓటు వేయండి. మీ గుండెలపై చేయి వేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయండి. టెట్ నిర్వహించి 11 వేల మంది నియామకపత్రాలు ఇచ్చింది నిజమైతే కాంగ్రెస్ కు ఓటు వేయండి. గుండెలపై చేయి వేసుకుని ఆలోచన చేయండి. ప్రతీ నెల ఒకటో తారీఖున మీ జీతాలు మీ ఖాతాలో పడితేనే ఓటు వేయండి.

గతంలో మీ జీతాలను కూడా మీరు అడుక్కునే పరిస్థితి కల్పించింది కెసిఆర్ కాదా?ఐటీఐలను ఎటీసీలుగా అప్ గ్రేడ్ చేసింది నిజమైతే మాకు ఓటు వేయండి. రాబోయే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించేందుకు వారికి ఉద్యోగం ఇచ్చింది నిజం కాదా? పారాలింపిక్స్‌లో విజయం సాధించిన అమ్మాయికి ఉద్యోగం, నగదు ప్రోత్సాహం అందించింది నిజం కాదా?

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దేశంలోనే మొదటిసారిగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇదొక విప్లవం. ఇది ఒక మార్పు. బీఆర్ఎస్ కు అసూయ, ద్వేషం, కోపం, అక్కసు ఉండటం సహజం. ఎందుకంటే వాళ్లు కూర్చోవాల్సిన కుర్చీల్లో మిగతా 2లో..

## బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచి తెలంగాణకు ఏం సాధించింది?

- కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకోగానే కేసులు బండి సంజయ్ నీరుగారుస్తున్నారు
- కృష్ణ మాదిగకు ముద్దు పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎందుకు పార్లమెంట్ లో చట్టం చేయరు?
- మమ్మల్ని ఓడించమంటే బీజేపీ వాళ్ళను గెలిపించమనేగా అర్థం
- మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మంచిర్యాల,ఫిబ్రవరి24(వార్త వేదిక సూర్య):** మీరు ఒక్క ఓటు వేస్తే ఇద్దరు సేవకులుగా ప్రేమ్ సాగర్ రావు, సురేఖ లభించారు. ఇక్కడ మిగతా 2లో..






## మాలలను

# గ్రూప్-4లో చేర్చాలి

- ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తగిన వాటాను ఇవ్వాలి
- అన్ని కులాలకు న్యాయం జరిగేలా శాస్త్రీయంగా వర్గీకరణ చేయాలి
- సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిత్యం నిలబడుతాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

**సికింద్రాబాద్,ఫిబ్రవరి24(వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ ABCD అనే నాలుగు గ్రూప్‌లుగా చేయాలని ప్రస్తుతం గ్రూప్ -3లో నేతకాని, మహర్,మాల దాసరి, హెూలీయ దాసరి, మిత్ అయ్యల వార్ మొదలగు కులాలను కొన సాగించి మాలలను గ్రూప్ - 4లో చేర్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత, హేతుబద్ధత పూర్తిగా లోపించిందని, అందువల్లనే అన్ని కులాల్లో అసంతృప్తి నెలకొని ఉందని.. కనుక అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

సికింద్రాబాద్ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిగతా 2లో..

## రేవంత్.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా?

- ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా ?
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి24(వార్త వేదిక సూర్య):** ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగ జారుడు రాజకీయమే. ముఖ్యమంత్రికే జరిగిన ఘోర



దుర్ఘటనపై సీరియస్ నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది ? రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతది?

ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్ కు వెళ్లే టైమ్ లేదా ? ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా ? ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా ?

ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున్న వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, మిగతా 2లో..

## టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు

# స్లీపర్ డాగ్‌ల సేవలు

- దెబ్బతిన్న కన్వర్‌కు మరమ్మత్తులు
- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు స్వస్తి
- సోమవారం ఉదయం నుండి సంఘటన స్థలంలో పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి
- మంత్రి కోమటిరెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం.

**నల్లగొండ జిల్లా బ్యూరో.ఫిబ్రవరి 24. (వార్త వేదిక సూర్య):**

SLBC దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి. వీరి బృందంలో దాదాపు



584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్‌లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హెూల్ టీమ్) మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్‌లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు మిగతా 2లో..



# 48 గంటలపాటు సైలెన్స్

- ఈనెల 27న వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం.
- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్
- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144వ సెక్షన్ అమలు
- బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం.
- పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు,ఇతరులు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.
- వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,నల్గొండ జిల్లాకలెక్టర్ ఇలా త్రిపాఠి.

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24, (వార్త వేదిక సూర్య):**

ఈ నెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

సైలెన్స్ పీరియడ్‌లో భాగంగా మంగళవారం సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 (గురువారం) సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, మిగతా 2లో..

## దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ

# సీబీఐకి అప్పగించండి

- దోషులందరినీ బొక్కలో వేస్తాం
- మీరు విచారణ చేస్తూ... మమ్మల్ని అరెస్ట్ చేయమంటారా?
- మీరు చీకటి ఒప్పందాలు చేసుకుని మాపై బురద చల్లుతారా?
- ఓటమి భయం సీఎంలో కన్పిస్తోంది
- సర్వేలన్నీ కాంగ్రెస్ కు 3వ స్థానమేనని తేల్చేశాయి
- అందులో ఓడినా, గెలిచినా పోయేదేమీ లేదంటున్నారు
- సర్కార్‌కు ధోకా లేకుంటే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ఎందుకొచ్చినట్లు?
- 51 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి బుకాయిస్తారా?
- బీసీ జాబితాలో ముస్లింలందరినీ కలిపి బీసీలకు అన్యాయం చేస్తూ కూడా మేలు చేసినట్లు అబద్ధాలాడతారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్,ఫిబ్రవరి 24, (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగమంతా పచ్చి అబద్ధాలు, అర్థ సత్యాలతో నిండిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి ఖాయమనే భయం ఆయనలో స్పష్టంగా కన్పిస్తోంది. ఇంటెలిజెన్స్ సహా అన్ని సర్వే సంస్థలన్నీ బీజేపీ గెలుపు తథ్యమని తేల్చేశాయి. కాంగ్రెస్ 3వ స్థానానికి పడిపోతుందని నివేదికలివ్వడంతో దిక్కుతోచని ముఖ్యమంత్రి హడావుడిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్‌ల్లో పాల్గొంటూ అబద్దాలాడుతూ, ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. గెలిచినా ఓడినా మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

### బీజేపీని బొందపెడితేనే
# తెలంగాణకు నిధులు వస్తాయ్

(మొదటి పేజీ తరువాయి)

మేం కూర్చున్నాం. బీఆరెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ఢిల్లీకి పోయేది లేదన్నారు. అధికారంలో పోయాక చీకట్లో కాళ్లు పట్టుకుని వెలుగులో ముచ్చట్లు చెబుతుండ్రు.తొలి ఏడాదిలోనే 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ది. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర వాళ్లది.. కానీ వరికి బోనస్ అందిస్తున్న ఘనత మాది. కాళేశ్వరం కూలిపోయినా పంటలకు నీళ్లు ఇచ్చి, గిట్టుబాటు ధర ఇచ్చి వడ్లు కొనుగోలు చేశాం. ఏం పాపం చేసిందని కాంగ్రెస్ ను ఓడించాలని అంటున్నారు? దేశంలో ఏ రాష్ట్రంలోనైనా మొదటి ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి ఉంటే మేం ఓట్లు అడగం అని మోదీకి సవాల్ విసురుతున్నా.

రెండుసార్లు బండి సంజయ్ ను గెలిపిస్తే ఏం తీసుకొచ్చిండు? పెద్ద బీసీ మోదీ, చిన్నబీసీ సంజయ్ కలిసి కనీసం బీసీల లెక్కలు కూడా తేల్చలేదు. బలహీన వర్గాల లెక్కలు తీసిన ఘనత మాది.. అందుకు కాంగ్రెస్ ను ఓడించాలని చెబుతున్నారా? జనగణనలో కులగణన చేర్చాలని మేం డిమాండ్ చేస్తున్నాం. సంజయ్ కు నేను విజ్ఞప్తి చేస్తున్నా మీ అధికారులను అడుగు బీసీలలో ముస్లింలను చేర్చింది ఎవరో? గుజరాత్ లో 39 ముస్లిం కులాలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నది నిజం కాదా?

మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నది నిజం కాదా?నాపై విమర్శలు చేసి మొత్తం బీసీలకే ద్రోహం చేయాలని అనుకుంటున్నావా? బీసీ రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేకనే బీజేపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతోంది. వచ్చే అసెంబ్లీలో పాలకు పాలు నీళ్లకు నీళ్లు చూపిస్తాం.దమ్ముంటే చర్చకు రండి. సికింద్రాబాద్ లో బండారు దత్తాత్రేయ ఉన్న బీసీ సీటును కిషన్ రెడ్డి తీసుకుండు. బీసీ అయిన బండిసంజయ్ ఉన్న పార్టీ అధ్యక్ష పదవిని కిషన్ రెడ్డి తీసుకుండు. కానీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఒక బీసీ మహేష్ గౌడ్ కు ఇచ్చింది.

బీసీల సీట్లు గుంజుకున్న కిషన్ రెడ్డి కూడా బీసీల గురించి మాట్లాడుతుండు. మందకృష్ణను కౌగిలించుకున్న మోదీ ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయలేదు. కానీ మీ రేవంతన్న ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలు చేసేందుకు చర్యలు తీసుకుండు. బీజేపీకి ఎనిమిది ఎంపీలను ఇచ్చినా తెలంగాణకు చిల్లిగవ్వ కూడా తీసుకురాలేదు. ఓట్లు అడిగే అర్హత సంజయ్, కిషన్ రెడ్డికి లేదు. బీజేపీని బొందపెడితేనే తెలంగాణకు నిధులు వస్తాయ్. బీజేపీని బొందపెట్టి తెలంగాణకు నిధులు సాధించుకుందాం.

# మాలలను గ్రూప్-4లో చేర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణను మాలలు మినహా ఎస్సీలలో మిగితా 58 కులాలు కోరుతున్నాయని అన్నారు. లక్షల డప్పుల ఉద్యమ ప్రభావంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఆగమేఘాల మీద శాసనసభలో ఆమోదించిందని అన్నారు.అయితే జస్టిస్ షమీమ్ అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఏ మాత్రం శాస్త్రీయత గానీ, హేతుబద్ధత గానీ పాటించలేదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నివేదికను పూర్తిగా అధ్యయనం చేయకుండానే ఆమోదించిందని అన్నారు. మాదిగల జనాభాను పరిగణనలోకి తీసుకున్నా లేదా వెనుకబాటుతనం ఆధారంగా తీసుకున్నా 12% రిజర్వేషన్లు రావాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ప్రకారం మూడు గ్రూప్ లు చేస్తే ఒక గ్రూప్ లో వెనుకబాటుతనం మరొక గ్రూప్ లో జనాభా మరొక గ్రూప్ లో ఏ ఆధారం లేకుండానే రిజర్వేషన్లు కేటాయించి అశాస్త్రీయంగా వర్గీకరణ చేశారు. ఈ తప్పులను లోపాలను సవరిం చాలని అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి మా విజ్ఞప్తి మేరకు కమిషన్ గడువు పొడగించారని ,అదే స్ఫూర్తితో అన్ని కులాల ఆకాంక్షల్ని పరిగణలోకి తీసుకుని న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని కేవలం మాదిగల కోసం మాత్రమే నడుపలేదని అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు లభించేలా చేయడమే మా లక్ష్యం అని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి నుండి సామాజిక న్యాయానికి, సమానత్వానికి కట్టుబడి ఉందని దాని ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గ్రూప్-1లో నుండి అభివృద్ధి చెందిన కులాలైన మన్నె, పంబాలా కులాలను తొలగించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల కేటాయింపులు, కులాల కూర్పు నిర్దిష్టంగా, హేతుబద్ధంగా చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి అన్ని విషయాలను వివరంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మనకు రావా ల్సిన న్యాయమైన వాటా కోసం మరో పోరాటాన్ని సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, బిసినేత డా.పృథ్వీరాజ్ యాదవ్, సయ్యద్ ఇస్మాయిల్, హెూలియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు జానకి రామయ్య,వేల్పుల సూరన్న, ఇంజం వెంకటస్వామి, రాగటి సత్యం, బొర్ర బిక్షపతి మాదిగ, ఇటిక శ్రీకృష్ణ మాదిగ ,కళా నేతలు మిట్టపల్లి సురేందర్, మచ్చ దేవేందర్, రామంచ భరత్, హైదరాబాద్ జిల్లా నేతలు టీవి నరసింహా, డప్పు మల్లికార్జున్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, VS రాజు, వెలుపుల విష్ణు మాదిగ,మునిరతి అరుణ్ మాదిగ, MSF జాతీయ అధికార ప్రతినిధి సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 24-02-2025, సోమవారము**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 25,17,349 /-**

**శ్రీ స్వామి వారికి 1134 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 56,700/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,19,600/- |
| కైంకర్యములు | - | 11,600/- |
| సుప్రభాతం. | - | 5,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 87,400/- |
| వ్రతాలు | - | 1,42,400/- |
| వాహన పూజలు | - | 6,800/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 17,360/- |
| పాతగుట్ట | - | 26,610/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,66,500 /- |
| యాదఋషి నిలయం | - | 50,432/- |
| సువర్ణ పుష్పార్చన | - | 61,800/- |
| శివాలయం | - | 10,000/- |
| శాశ్వత పూజలు. | - | 20,000 /- |
| పుష్కరిణి | - | 1,150/- |
| ప్రసాదవిక్రయం | - | 8,38,940/- |
| లాకర్స్ | ------------------ | |
| అన్నదానం | - | 20,631/- |
| విమాన గోపురం | - | nill/- |
| లీజెస్ | - | 3,00,000/- |
| ఇతరములు | - | Nill/- |




# నేటి సాయంత్రం నుంచి మద్యంషాపులు బంద్

- **ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు**
- **25 సాయంత్రం 4:00 నుండి 27 సాయంత్రం 4:00 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేత.**
- **నిబంధనలు అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.**
- **తెలంగాణ ఎక్సైజ్ కమిషనర్ సుధీర్ బాబు.**

నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య): ఈనెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ పరిధిలో 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 27వ తారీకు సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులు, రెస్టారెంట్లు, హెూటల్లు, క్లబ్బులు మరియు ఇతర అన్ని రకాల మద్యం అమ్మకాలను నిలిపివేస్తూ తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968, సెక్షన్ 20, ప్రకారం కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. "డ్రై డే"ఆదేశాలు అమలులో ఉన్న ఈ రెండు రోజులలో సాధారణ మద్యం షాపులతోపాటు ఇతర రకాల మద్యం అమ్మకాలకు లైసెన్సులు పొందిన వారు కూడా ఎటువంటి అమ్మకాలు లేదా సర్వ్ చేయడం జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉండడం వల్ల



ఎటువంటి మద్యం అమ్మకాలూ జరగకుండా అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచి తెలంగాణకు ఏం సాధించింది?

(మొదటి పేజీ తరువాయి)

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పోటీపడుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టలేదు. బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్, కవిత కాంగ్రెస్ ను ఓడించమంటున్నారు. ఎవరికి ఓటు వేయమని బీఆర్ఎస్ నాయకులు కోరుతున్నారు? కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత ఎవరికి ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తారో తెలపాలి.

లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి 8 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోతే 8 చోట్ల బీజేపీ గెలిచింది. ఇందులో ఉన్న మతలబు ఏమిటి? బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచి తెలంగాణకు ఏం సాధించింది? తెలంగాణ నుంచి బీజేపీ కి ఎంపీలు కావాలి. మా ఓట్లతో కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి కావాలి కానీ తెలంగాణకు మీరు ఏం చేశారు? ప్రాణహిత చేవెళ్లను చేపడితే ఆదిలాబాద్ సస్యశ్యామలం అయ్యేది. మహారాష్ట్ర అనుమతులు ఇవ్వలేదన్నారు. అనుమతులు బీజేపీ ఎందుకు ఇప్పించలేదు? మేము ఉపాధ్యాయ ఉద్యోగాలతో పాటు ఇతర ఉద్యోగాలు 55 వేలు ఇచ్చాం. మేము ఉద్యోగాలు ఇవ్వడం నిజం కాకపోతే మీరు మాకు ఓటు వేయవద్దు. మేము 55 వేల ఉద్యోగాలు ఇస్తే నరేంద్ర మోదీ తెలంగాణకు 2 ఉద్యోగాలు ఇచ్చారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి మాత్రమే 2 ఉద్యోగాలు నరేంద్ర మోదీ ఇచ్చారు. నైపుణ్యాల పెంపునకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభించాం. రాబోయే ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్స్ సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం.

దక్షిణ కొరియా లోని ఒక్క యూనివర్సిటీ నుంచి పాల్గొన్న ఒక్క మహిళ 3 గోల్డ్ మెడల్స్ సాధిస్తే 100 కోట్ల పైన జనాభా ఉన్న మనదేశం ఎన్ని గెలిచింది. ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాల సాధనకు దావోస్ సదస్సులో పాల్గొని కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఈ రోజు కూడా ఒక సాఫ్ట్వేర్ సంస్థ ప్రారంభించి వచ్చా. మా ప్రభుత్వం 25 లక్షల కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. రుణమాఫీ అయిన కుటుంబాల వారు నరేంద్ర రెడ్డికి ఓటు వేయాలి.

3 ఎకరాల వరకు రైతు భరోసా వేశాం. మార్చి 31 వరకు రైతు భరోసా పూర్తి చేస్తాం. అక్కాచెల్లెళ్లు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, 200 లోపు యూనిట్ల విద్యుత్ ఇళ్లకు ఉచితంగా వచ్చే వారు నరేందర్ రెడ్డి కి ఓటు వేయండి. పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏం వెలగబెట్టారు?

మిగులు రాష్ట్రాన్ని దివాలా తీయించి కేసీఆర్ ఫాం హౌస్ లో చల్లగా పడుకున్నాడు. మమ్మల్ని ఓడించమంటే బీజేపీ వాళ్ళను గెలిపించమనేగా అర్థం.

రాష్ట్ర అభివృద్ధికి నేను కొట్లాడుతుంటే నా కాలు పట్టుకొని, నా అంగి పట్టుకొని కేసీఆర్ అడ్డుకుంటున్నారు. మోదీ, కేసీఆర్ కలిసి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పెద్ద బీసీని చెప్పుకునే మోదీ 12 ఏళ్లుగా చేయని బీసీ కుల గణనను 12 నెలల కాలంలో నేను చేశా. 1931 తర్వాత చేయని కుల గణనను నేను చేశా. ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని మేము అసెంబ్లీలో ఆమోదించాం. మంద కృష్ణ మాదిగకు ముద్దు పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎందుకు పార్లమెంట్ లో చట్టం చేయరు? మేము కేసులు పెడితే అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాకుండా చేస్తుంది. ఎవరో బండి సంజయ్ చెప్పాలి. మేము ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కామ్ కాగితాలను ఈడి పట్టుకుపోయింది. కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకోగానే కేసులు బండి సంజయ్ నీరుగారుస్తున్నారు. మెట్రో రైల్ రాకుండా కిషన్ రెడ్డి, మూసీ పునరుజ్జీవం కాకుండా ఈటల రాజేందర్ అడ్డుకుంటున్నారు.

రాష్ట్రానికి సంబంధించి ప్రతి పనిని కేంద్రంలో కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. నిజంగా కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ పునరుజ్జీవం, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు, నిధులు, మెట్రో రైలు కు అనుమతులు, నిధులు సాధించాలి. నేను ఎవరిని దూషించదలుచుకోలేదు. మీకు తెలియజేయడానికి ఇవన్నీ చెప్పా. పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏం చేయలేని వాళ్లు పది నెలల మా పాలనపై పడు తున్నారు. ఎన్నికల కోడ్ తో మేము పది నెలలు కూడా పూర్తిగా పాలించలేదు. నేను మీలో ఒకడిని.. సామాన్యుడిని.

# ట్రిలియన్ డాలర్ల జీడీపీ తెలంగాణ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

విస్తరణతో హైదరాబాద్ బయోటెక్ హబ్గా తన స్థానాన్ని మరింత బలోపేతమైందన్నారు. 'గత ఏడాది ఆగస్టులో శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లినప్పుడు ఆమ్ జెన్ రీసెర్చ్ అండ్ డెవల ప్మెంట్ సెంటర్ను సందర్శించాను. ఔషధాలపై పరిశోధన, కొత్త ఔషధ ఆవిష్కరణల ద్వారా ప్రజల జీవితాలను మార్చేందుకు అమ్జెన్ చేస్తున్న ప్రయత్నాలను అడిగి తెలుసుకున్నాను. మాతో భాగస్వామ్యం పంచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తామని అప్పుడే ఆహ్వానించాను. ప్రపంచంలోనే పేరొందిన బయో టెక్ కంపెనీ అమ్జెన్ ఇప్పుడు హైదరాబాద్లో ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పడం ఆనందంగా ఉంది...' అన్నారు.

'తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయో-టెక్ రంగాల్లో అగ్రగామిగా ఉంది. ట్రిలియన్ డాలర్ల జీడీపీ సాధించే లక్ష్యంతో తెలంగాణ అడుగులేస్తోంది. చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది...' అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పరిశ్రమల అభివృద్ధి, దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళికలను తప్పకుండా మా ప్రభుత్వం సహకరిస్తుందని, పరిశోధనలు, నైపుణ్యాల అభివృద్ధి, విద్యలో భాగస్వామ్యం పంచుకునే కార్యక్రమాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

అమ్జెన్ వంటి ప్రపంచ అగ్రగామి సంస్థలు రాష్ట్రానికి రావటం కొత్త అవకాశాలను తెచ్చి పెడుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బయోటెక్, టెక్నాలజీ రెండింటి సమ్మిళితంగా ఆవిష్కరణలకు కొత్త వేదిక ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. త్వరలోనే హైదరాబాద్ వరల్డ్ బయో టెక్ హబ్గా మారుతుందని ఆకాంక్షను వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన సేవలందించడానికి, ప్రపంచ వ్యాప్తంగా నెట్వర్క్తో పాటు సాంకేతికతను ఉపయోగించుకోవాలనే మా ప్రయత్నంలో ఈ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కొత్త మైలురాయిని సూచిస్తుందని అమ్జెన్ ఛైర్మన్, చీఫ్ ఎగ్జ్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్వే అన్నారు. సంస్థ విస్తరణకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా దాదాపు వంద దేశాల్లో అమ్జెన్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సంస్థలో 28 వేల మంది ఉద్యోగులున్నారు. ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన వ్యాధులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో లక్షలాది మంది రోగులకు ఆరోగ్యం అందించేందుకు అమ్జెన్ వినూత్నమైన ఔషధాలను కనుక్కొని తయారు చేస్తోంది. 40 ఏళ్ల కిందట అమ్జెన్ బయోటెక్ ఫార్మా పరిశ్రమను స్థాపించింది. క్యాన్సర్, గుండె జబ్బులు, బోలు ఎముకల వ్యాధి, ఇన్ఫ్లమేటరీ వ్యాధులు, అరుదైన వ్యాధుల చికిత్సరే ఇప్పటికే ఉన్న ఔషధాలతో పాటు విస్తృతమైన మరియు లోతైన పరిజ్ఞానం తో అమ్జెన్ తమ ఉత్పతులను అభివృద్ధి చేస్తోంది.

# 48 గంటలపాటు సైలెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని పేర్కొన్నారు.

దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్లో ఎవరు రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లా యేతర వ్యక్తులు ఎవరు జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్పోల్స్ నిషేధమని వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం అమ్మకాలపై సేదం ఉంటుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించే మార్చి 3 న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి ప్రకటనలో వెల్లడించారు.

# దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి ధోకా లేదు... నాకేం ఫరఖ్ లేదని బుకాయిస్తున్నడు. అంత ధీమా ఉంటే ఎన్నికల ప్రచారానికి ఎందుకు వచ్చినట్లు?

చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవు. ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఎన్నికల్లో పాల్గొంటూ డబ్బు, అధికార బలంతో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. దీనికితోడు ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపు లకు పాల్పడుతున్నారు. ఇయాళ రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే... ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేము ఉన్నామా? అనే అనుమానం వస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్రం పరిధిలోనిది. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు స్కాంలు చేసింది రాష్ట్రంలోనే... దోచుకున్న సొమ్మంతా తెలంగాణ ప్రజలదే. విచారణ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. కొంత మంది నిందితులను అరెస్ట్ చేసింది ప్రభుత్వమే.

లా అండ్ ఆర్డర్ మీ చేతిలో పెట్టుకుని మీరేందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందించడం చూస్తుంటే నవ్వొస్తుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పోతే.... కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా ఆయా స్కాంల సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? మరి వాళ్లను ఇన్నాళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్ రావు సహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10 నెలలకుపైగా జైల్లో ఉంచిన మీరు కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? పైకి తిడుతున్నట్లుగా ఉంటూ నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ అరెస్ట్ కాకుండా కాపాడుతూ ఆయా కేసులను నీరుగారుస్తున్నది మీరు కాదా? మీకు నిజంగా నిజాయితీ ఉంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్ది డ్రగ్స్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయండి.

ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి బొక్కలో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటది. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా న్యాయ స్థానాల ఆదేశాలు లేకుండా సీబీఐ తనంతట తాను విచారణ జరిపే అధికారం లేదని తెలిసి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద చల్లడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనం. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ముఖ్యమంత్రి అర్ధ సత్యాలు, అబద్దాల తోనే ప్రజలను మభ్యపెడుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని, ఆ సంఖ్యను 46 శాతానికి ఎట్లా తగ్గిస్తారని అసెంబ్లీ సాక్షిగా నాటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావులే చెప్పారు. మరి ఆనాడెందుకు ముస్లిం జనాభా గురించి సీఎం నిలదీయలేదు?

రాష్ట్రంలో ఉన్న ముస్లింల్లో 80 శాతం మందిని బీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసి నిజమైన బీసీ బిడ్డల పొట్టకొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? బరాబర్ మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తాం. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి బీసీ బిల్లు పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

# రేవంత్.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా?

(మొదటి పేజీ తరువాయి)

బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా ? రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యూయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాత పెడ్తారు.

# టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు స్లీపర్ డాగ్‌ల సేవలు

(మొదటి పేజీ తరువాయి)

స్నిఫ్ఫర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిఫ్ఫర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వీయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్‌లో ఉండి పర్యవేక్షిస్తున్నారు. నేడు సాయంత్రం జెపి కార్యాలయంలో సహాయ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందే కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , స్థానిక ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, హైడ్రా కమీషనర్ రంగనాధ్, ఆర్మీ, నేవి, NDRF, SDRF, MoRTH, నవయుగ, SCCL, జేపి సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశం అనంతరం విలేకరులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, టన్నెల్‌లో చిక్కుకున్నవారిని వెలికితీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తు న్నట్టు ప్రకటించారు. ఇప్పటికీ వారు సజీవంగా ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. టన్నెల్ లో చిక్కుకున్న ఒక అధికారి మొబైల్ ఫోన్ రింగ్ అయిందని, దాని ప్రకారం సిగ్నల్‌తో వారి లొకేషన్ గుర్తించామన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

## సీఎం ఢిల్లీ పోతరో.. మోదీ కాళ్లు పట్టుకుంటారో..

# మిర్చికి మాత్రం మద్దతు ధర సాధించాలి



**కేసముద్రం, ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి ఢిల్లీ పోతారా.. ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటారా... ఏం చేస్తారో మాకు సంబంధం లేదు. కానీ కచ్చితంగా రూ. 25 వేల మద్దతు ధర సాధించాల్సిందే అని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి లొల్లి చేశారని, ఇక్కడ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక మాట కూడా మాట్లాడడం లేదని విమర్శించారు.

సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత కేసముంద్రం మిర్చి యార్డును సందర్శించారు. కష్టాలను, ఇబ్బందులు, మిర్చి ధరల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మాట్లాడుతూ...ధరలు తగ్గి రాష్ట్రవ్యాప్తంగా మిర్చి రైతులంతా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది క్వింటాలు మిర్చి ధర రూ. 25 వేలు ఉండగా... అది ఈ సారి రూ. 11 వేలకు పడిపోయిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఒక ఎకరా మిర్చి పంట సాగు చేయడానికి రూ. 2-3 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే గిట్టుబాటు ధరను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చితో పాటు కూడా పసుపు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.

మహబూబాబాద్ - కేసముద్రం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టే ఉంటారని, ఓటుకు నోటు కేసులో కూడా ఒకరు ఏ1, మరొకరు ఏ3గా ఉన్నారని, అయినా కూడా మిర్చి రైతుల కష్టాలు సీఎంకు చెప్పడానికి వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, దాంతో మహబూబాబాద్ ప్రాంతంలో 3 లక్షల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు. ఈ ఏడాది నీళ్లు విడుదల చేయాల్సిందేనని, లేదంటే రైతుల తరఫున తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.






## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బిల్ కలెక్టర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అధికారులు లంచం తీసుకుంటుండగా ఓ బిల్ కలెక్టర్ అతని అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. సర్కిల్ పరిధిలో పని చేసే బిల్ కలెక్టర్ మధు, అసిస్టెంట్ రమేష్ సహాయంతో ఓ సమస్య పరిష్కారానికి రూ. లక్షను డిమాండ్ చేశారు. చివరకు రూ.45 వేలకు అంగీకరించారు. లంచం సొమ్మును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఫిర్యాదులను ప్రజల నుంచి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఆయా విభాగాలకు ఫిర్యాదులను అందిస్తామని తెలిపారు.




## పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాలకు

# స్పందించిన ఇర్రిగేషన్ శాఖ ఉన్నతాధికారులు



**పాలకుర్తి, ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఇటీవల ఇర్రిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో, వారు పాలకుర్తి నియోజకవర్గంలోని లింగలఘనపూర్ మండలంలో ఉన్న శ్రీమన్నారాయనపురం గ్రామంలోని కెనాల్ క్లీనింగ్ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కెనాల్ ద్వారా సాగునీరు నవాబ్ పేట రిజర్వాయర్‌కి చేరుతుంది, అక్కడి నుండి దేవురుప్పాల మండలంలోని పలు గ్రామాలకు కూడా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలియజేశారు..

ఈ పనులను పర్యవేక్షించేందుకు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఈ పనులను పరిశీలించారు..


ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడిన విషయం తెలిసిన కొందరు కావాలనే అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడినట్టు బిల్డప్ ఇస్తూ, రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారు అని మండిపడ్డారు. వారు ప్రశ్నిస్తూ, అధికారంలో ఉన్నప్పుడు చెయ్యలేని పనులను ఇప్పుడు ఎలా అధికారులతో మాట్లాడి చెప్తున్నారు,అని ప్రశ్నించారు..

వారు ప్రజల కోసం నిజమైన సేవలు చేయకుండా, ఇతరులు చేస్తున్న పనులను ఉపయోగించి మోసం చేసే విధానాన్ని తప్పు పట్టారు. ప్రజలను మోసం చేయడం మాత్రమే కాదు, ఇప్పుడు డబ్బులు కొట్టడమే వారి లక్ష్యంగా మారిపోయింది, అని తీవ్రంగా హెచ్చరిస్తూ, మండిపడ్డారు..

# తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉంది

### గుర్రల పోటీలు ఎంతో ఖరీదైన క్రీడలు

### న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతినిధి క్రీడల సలహాదారు మాజీ జితేందర్ రెడ్డి







**మొయినాబాద్,ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉందని.. దేశ విదేశాల్లో జరిగే విభిన్న క్రీడల పోటీలను తెలంగాణలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని మాజీ ఎంపీ, న్యూఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు (క్రీడల వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలోని హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ లో వరల్డ్ ఆరీన పోలో ఛాంపియన్ షిప్ 2025 గుర్రపు స్వారీలు పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఇందులో దాదాపు 8 దేశాల కు చెందిన గుర్రపు స్వారీల క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గుర్రపు స్వారీలు అంటే ఒకప్పుడు దేశ విదేశాల్లో జరిగేవని ఇప్పుడు మన తెలంగాణలో ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయం అన్నారు. ఖరీదైన గుర్రపు స్వారీల పోటీలు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నగర శివారులో దాదాపు 60 గుర్రాల తో గుర్రపు స్వారీల పోటీలు నిర్వహించడం పై నిర్వాకుడు చైతన్యను జితేందర్ రెడ్డి అభినందించాడు. ఈ పోటీలో ముగింపులో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వానిస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తరువాత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తెలంగాణ క్రీడల టూరిజాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ గుర్రపు స్వారీల పోటీలు హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ యజమాని చైతన్య ఆధ్వర్యంలో జరగనున్నాయి.

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు యూనిఫాంలు అందజేసిన నవ యువ యూత్ క్లబ్ సభ్యులు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** అంగన్వాడి కేంద్రాలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలకు విద్యాభ్యాసానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆటల ద్వారా బోధన కొనసాగిస్తున్నారని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏరువా కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మహిళాదేవపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి కేంద్రం 2, మాధ్యమి కోన్నత పాఠశాలల ఆధీనంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్ లను అందించారు. వాటిని సోమవారం క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రంలో మంచి అలవాట్లు నేర్చుకోవడం, పాటలు కథల ద్వారా భాష శాస్త్రీయ పరిజ్ఞానం సృజనాత్మకతను ప్రోత్సహించడం, నాటకీకరణ సంభాషణల ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా అంగన్వాడి కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లల అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రభుత్వ సహకారంతో మరిన్ని మెరుగైన విద్యా సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, హెల్పర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కారించాలి

### - బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం డిమాండ్ల కోసం వారు చేయని ప్రయత్నమంటూ లేదు. అన్ని రాజకీయ పార్టీలు రేపు మాపు అని చెప్పి చేతులు దులుపు కుంటున్నాయని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా వారి యొక్క సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శివాలయం

- ◆ నేటి నుండే శ్రీ శివ గంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ◆ మహేశ్వర శివగంగ ఆలయం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన దేవస్థాన కమిటీ సభ్యులు, అధికారులు




**మహేశ్వరం,ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** నీటి నుంచి జరగబోయే శ్రీ రాజరాజేశ్వర బ్రహ్మోత్సవాలకు మహేశ్వరంలో ప్రసిద్ధిగాంచిన ఘాగంగా పుణ్యక్షేత్రం ముస్తాబయింది దేవస్థాన కమిటీ సభ్యులు పనులను పర్యవేక్షిస్తున్నారు ఈనెల 25 నుండి గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమై మార్చి 1న నిర్వహించే రథోత్సవంతో కార్యక్రమాలు ముగిస్తాయి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, ఈ బ్రహ్మోత్సవాలకు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు, అన్ని విభాగాల అధికారులు, బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్నారు, విఐపిలు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున దేవస్థాన కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు, కొన్ని వందల సంవత్సరాల క్రితం మహేశ్వరుడు శివుని రూపంలో వెలిసింది అందుకే ఈ క్షేత్రానికి మహేశ్వరం కు ఆ పేరు వచ్చిందని పూర్వీకులు అంటున్నారు, ఈ దేవాలయం ఆరు ఎకరాలలో సు విశాలంగా విస్తరించి నాలుగు వైపులా ప్రాంతాలకు బురుజులు ఉండి ప్రతి ఒక్క ఆకర్షణగా నిలుస్తుంది దేవాలయంలో గణపతి, వీరభద్రుడు, పార్వతి దేవి, వంటి ఆలయాలు భక్తులకు దర్శనమిస్తున్నాయి, శ్రీ శివలింగ దేవాలయంలో చుట్టూ 16 ఆలయాలు ఉన్నాయి, పుష్పరికి మధ్య భాగంలో రెండవ అంతస్తుల కట్టడం జరిగింది, పై కట్టడంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం కొలువుదీరింది , అదేవిధంగా కింద భాగంలో రాతితో నిర్మించబడిన 1980 వ సంవత్సరంలో ఇప్పటి ప్రభుత్వ అనుమతులతో రాజరాజేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్టించి అప్పటినుండి గ్రామ పెద్దలు బ్రహ్మోత్సవాలను ఆనవైతిగా నిర్వహిస్తున్నారు, 12వ శతాబ్దంలో ఈ దేవాలయం కాకతీయ మహారాజుల ఆధీనంలో ఉండేది ని పూర్వికులు చెప్తున్నారు ఆ తర్వాత తురై శంకర్ సార్ క్రాంతి హెడ్మాస్టర్ సార్ పైసా పైసా పోగుచేసి ఈ దేవాలయాన్ని పట్టించుకోని అప్పటినుండి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తూ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు పూనుకున్నట్లుగా ప్రజలు చెబుతున్నారు, ప్రతి ఏటా మహేశ్వరం గ్రామ పెద్దలు గ్రామస్తులు సహకారంతో విరాళాలు సేకరించి అనవైతిగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు, ఆ తర్వాత కాలక్రమైన దేవాలయాన్ని మహేశ్వరం గ్రామం ప్రజలు గ్రామస్తుల సహకారంతో శివరాత్రి రోజున పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు, ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ను పురస్కరించుకొని మహేశ్వరానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని దృష్టిలో పెట్టుకొని నాలుగు రోజులపాటు వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యాలు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు, ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మహేశ్వరం పూర్వ విధులను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసి చిన్న పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండేందుకే సర్కస్ స్టాలను ఎగ్జిబిషన్లను ప్రతి ఏటా నిర్వహిస్తుంటారు, బ్రహ్మోత్సవాలకు పై అధికారుల సూచన మేరకు వాహనాల పార్కింగ్ తో పాటు భారీ బందోబస్తును ఏర్పాట్లు చేస్తామని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు, బ్రహ్మోత్సవాలకు విఐపి ల తాకిడి ఎక్కువగా ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విధులు నిర్వహిస్తారని ఆయన వెల్లడించారు,

శివగంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్ ప్రతి ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పరిష్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని స్వామివారిని దర్శించుకోవడానికి విఐపి లతోపాటు సాధారణ దర్శనం కోసం ప్రత్యేక దర్శనాలను ఏర్పట్టు చేసాము , మహేశ్వరం గ్రామానికి ఈ దేవాలయం తోనే మంచి గుర్తింపు వచ్చింది ప్రజల సహాయ సహకారాలతో చిన్న పెద్ద తేడా లేకుండా దేవాలయం అభివృద్ధికి విరాళాలు సేకరించి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్ని శాఖ అధికారులతో సమయం చేసుకుంటూ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా చేస్తాం

ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా మంత్రులు, అధికారులు పెద్ద ఎత్తున రానున్నారు, బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి లక్షలలో భక్తులు వచ్చే అవకాశం వారందరికీ ఇలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసాం ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ తెలిపారు ,

## ప్రాణవభక్త సమాజం ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో హైదర్గూడా లో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోనున్నట్లు ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొంగ్ర నరసింహ, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్లు అన్నారు. మంగళవారం నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాటు సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ, బీ మల్లారెడ్డి, కోశాధికారి బి హరినాథ్, కార్యదర్శి కే హరినాథ్, ముఖ్య సలహాదారులు ఎన్ మల్లారెడ్డి, మొంగ్ర కొమురయ్య, ప్రచార కార్యదర్శులు ఎస్ విజయ్ కుమార్, ఎం ఐలయ్య, కార్యవర్గ సభ్యులు జయానంద్ రెడ్డి, ఏం బాలు, శ్రీకాంత్, పెంటల సుధాకర్ రెడ్డి, ఎం రాము, ఎస్ సురేష్, ఎస్ ఆనంద్, ఆర్ గండయ్య, ఆర్ జగన్, ఎం రాజు, కే ప్రసాద్, ఈ సహదేవరెడ్డి, ఎస్ రమేష్, బి దయాకర్, గురుప్రీత్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి: వ్యవసాయ కార్మిక సంఘం



**మోత్కూరు, ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆ సంఘం ఆధ్వర్యంలో మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని, పెన్షన్ పెంచి అర్హత ఉన్న వాళ్ళందరికీ ఇస్తామని, నూతన రేషన్ కార్డులు ఇస్తామని, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని, దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇస్తామని ఇలా అనేక వాగ్దానాలను ఇచ్చి అధికారంలోకి తర్వాత పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పాలకులు ఎన్నికల్లో గెలవడానికి హామీలు ఇవ్వడం గెలిచిన తర్వాత పరిపాటిగా మారిందని విమర్శించారు. చజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఇంకా ప్రారంభించకపోవడం వల్ల వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ,ఇప్పటికైనా వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు ఇచ్చి అందరికీ పని చూపించాలని కోరారు. వంద రోజులు పనిని రెండువందల రోజులకు పెంచి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్నా సమస్యల సాధనకోసం త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ

కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య , నాయకులు చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య తదితరులు ఉన్నారు.

# పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర
- మహిళా మొర్చా ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచారం



**ఆలేరు నియోజవర్గం/వార్తా వేదిక సూర్య:** బిజెపి బలపరిచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర అన్నారు. ఈ మేరకు సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గౌరాయపల్లి,మాసాయిపేట, యాదగిరిపల్లి,యాదగిరిగుట్ట బాలుర , బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కల్సి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు 317 జీవో కి విరుద్ధంగా కొట్లాడినటువంటి పార్టీ బిజెపి అని అన్నారు. ప్రజల పక్షాన ఉండే పార్టీ, సమస్యల మీద కొట్లాడే పార్టీ, భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యం మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బూర్గు లాస్య, బెలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పభుత్వ హాస్టళ్లలో కామన్ డైట్ అమలు చేయాలి

**ప్ర.ఐ.ఎస్ ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి శాంతికుమార్**



**మోత్కూరు ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో డైట్ కామన్ డైట్ పాటించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏ.ఐ.ఎస్.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ మోత్కూరులో ఎస్ .సి.,బీసీ ప్రభుత్వ హాస్టల్ లను పరిశీలించి, విద్యార్థుల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు . రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న కామన్ డైట్ చార్జీలు అమలవుతున్న మోత్కూరులో బీసీ బాలుర బాలికల ఎస్సీ బాలికల బాలుర వసతి గృహాల్లో కామన్ డైట్ అమలు కావట్లేదన్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు.

పరీక్షల సమయంలో వార్డెన్లు తప్పనిసరిగా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సమయ పాలన పాటించాలని అన్నారు

విద్యార్థులు చదువులో శ్రద్ధ వహించాలని, పరీక్షల సమయంలో క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులు తమ హక్కుల గురించి తెలిసి, సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అన్ని రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేలా ముందుకు సాగాలని చెప్పారు. మూడ నమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, స్వయం అభివృద్ధికి దోహదపడే మార్గాలను సూచించారు.

విద్యార్థులు తమ సమస్యలను విద్యార్థుల సంక్షేమం, అభ్యాసం మెరుగుపరచడంలో ఏఐఎస్ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ జిల్లామాజీ సహాయ కార్యదర్శి నవీన్ మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దాచారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిత్తలూరి సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతి పట్ల మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం బాధిత కుటుంబానికి 2000( రెండు వేలు) ఆర్థిక అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులు గుండగోని రామచంద్రు, రాచకొండ బాలరాజు, పానుగుల్ల రవి, బుర్ర యాదయ్య, గనగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మర్యాద పూర్వకంగా కలిసిన అనిల్

**మోత్కూరు ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం నాడు హైదరాబాద్ సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు (అడ్డ గూడూరు సిపిఎం మండల) కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సోమ వారం హైదరాబాదులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా




సత్కరించి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈనెల 26 న కళ్యాణ ఉత్సవం, 27 న శతఘటాభిషేకం, 28 రథోత్సవ కార్యక్రమాలు జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుడికాల బిక్షపతి, ప్రతినిధులు పొట్ట బత్తిని గిరి , భోగ శ్రీరాములు, ఆ డెపు భాను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎండిపోయిన వరి పంటను అధికారులు పరిశీలించాలి

**ఎకరాకు 25 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**



**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య:** జిల్లాలో ఎండిపోయిన వరి పంటను సంబంధిత అధికారులు పరిశీలించి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం రోజున మోటకొండూరు మండలంలోని గిరి బోయిన గూడెం గ్రామపంచాయతీ పరిధిలో మేడికుంటపల్లి గ్రామంలో పన్నాల కృష్ణారెడ్డి వరి పొలాన్ని రైతు సంఘం ఆధ్వ ర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 5 ఎకరాలు వరి నాటు పెడితే అందులో నాలుగు ఎకరాలు నీళ్లు లేక ఎండిపోయిందని తెలిపారు. రబీ సీజన్లో ఈ ఫిబ్రవరి మాసంలోనే ఎండలు తీవ్రం కావడంతో జిల్లాలో చాలా గ్రామాల్లో వరి పంట ఎండిపోయిందని అన్నారు. వచ్చే నెల నాటికి మరింత పరిపంట ఎండిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు పంట పొలాలను పరిశీలించి ఎండిన వరి పంటను లెక్క తీయాలని ఎండిపోయిన పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో నేటికీ జమ కాకపోవడంతో రైతులు ప్రైవేటు అప్పులు చేసి పెట్టుబడి పెట్టారని, తీరా పంట చేతికొచ్చే సమయంలో ఎండిపోయి రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల పాలైన రైతులను ఆదుకోవాలని అన్నారు. పది, పదిహేను రోజుల్లో బోర్లు, బావుల కింద సాగుచేసిన వరి పంట కోతకు రానున్నదని అందుకు అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మధ్య దళారుల దోపిడి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు పైళ్ల దయాకర్ రెడ్డి, పీసరి మల్లారెడ్డి, నాళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.






## ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పోలెపాక ఎట్టయ్య సోమవారం అనారోగ్యంతో మరణించగా తుమ్మల నరసయ్య సేవాసమితి సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నరసయ్య సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి, అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, ఆవుల సత్యనారాయణ, తుమ్మల సంతోష్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, పిట్టల సుధాకర్, ఆవుల అంజయ్య, సుక్క రామచంద్రయ్య, సుంకి ఆనంద్, నరసింహ, బోగారం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఆలేరు/వార్తా వేధిక సూర్య:** పేదరికం నుండి వచ్చి తమతో కలిసి పోలీస్ ఉద్యోగం సాధించి, 2011లో కాకినాడ నందు ఒకేదగ్గర అందరూ ట్రైనింగ్ పూర్తిచేసి యూసుఫ్ గూడా నందు 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న హెడ్



కానిస్టేబుల్ దోసపాటి బాలరాజు 28/12/2024 న మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వారి సహచర ఉద్యోగులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మిత్రుని కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలి అని తలచి తమవంతుగా (1,30,000) ఒకలక్ష ముప్పై వేల రూపాయలను సేకరించి వాటిని బాలరాజు చిన్న కూతురు శ్రావణి పేరు మీద పోస్ట్ ఆఫీసులో అకౌంట్ తీసి పాస్ బుక్‌ను వారి కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది.బాలరాజు కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనై స్నేహానికి విలువ ఇచ్చి సహాయం చేసినందుకు సహచర ఉద్యోగులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ప్రసాద్ ముదిరాజ్,రామకృష్ణ ముదిరాజ్,స్వామి,మురళీ, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాయాలైన వారిని పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మెన్ మహేందర్ రెడ్డి

**మోటకొండూర్/వార్తా వేధిక సూర్య:** ఇటీవల మోటకొండూరు మండలంలోని చాడ గ్రామానికి చెందిన పలువురు స్వాములు కుంభమేళ కు వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగి గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రయిట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారిని పరామర్శించారు.వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్ర మంలో వారితో పాటు పలువురు ఉన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**- బీజేపీ మోటకొండూరు మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి**

**మోటకొండూర్/వార్తా వేధిక సూర్య:** భారతీయ జనతా పార్టీ మోటాకొండూరు మండలం అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి బీజేపీ పులి సర్వోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పడమటి జగన్ మోహన్ రెడ్డి విచ్చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటకు ఎల్లవేళలా మీకు అందుబాటులో



ఉంటూ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా మీకు అండగా ఉంటాడనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి చిర్ర రవీందర్ పల్లా జితేందర్ రెడ్డి, బైరపాక స్వామి , బీజేవైఎం మండల అధ్యక్షుడు భూమండ్ల సతీష్, గంగరాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## దశరథను పరామర్శించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, ఫిబ్రవరి 24( వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండలంలో కోటమర్తి గ్రామంలో ఇటీవల తాటిచెట్టు పై నుండి క్రిందపడి తీవ్రంగా గాయపడి నాగోల్‌లో సుప్రజ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గూడ దశరథ గౌడ్ ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం నాడు ఆసుపత్రికి వెళ్లి దశరథ ను పరామర్శించి , యోగక్షేమాలు తెలుసుకొని తన వంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన దశరథ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. దశరథ త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్" ను కోరినట్లు తెలిపారు.

### భా.జ.పా. ఎమ్మెల్సీ సర్వోత్తమ్ రెడ్డి
## మద్దతుగా ప్రచారం


**మోత్కూరు, ఫిబ్రవరి 24( వార్త వేదిక సూర్య):** నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బా .జ.పా. ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమం రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



గెలిపించాలని కోరుతూ బా.జ.పా.మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బా.జ.పా.జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య ,జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు చాడ మంజుల ,మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య ,నాయకులు కందుకూరి ప్రకాష్ ,మల్లేశం జినుకల దశరథ విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన నిరుపేద శతాధిక వృద్ధుడు వేముల నర్సయ్య (115) ఆదివారం మృతి చెందగా, గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మాధవరెడ్డి సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో



గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి, బుగ్గ మనోజ్ కుమార్, పల్లెర్ల యాదయ్య, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బుగ్గ శ్రీను, బుగ్గ మల్లయ్య, బుగ్గ కృష్ణ, పల్లెర్ల స్వామి, బుగ్గ నాగరాజు, బుగ్గ మల్లయ్య, బుగ్గ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సోలార్ పవర్ ప్లాంట్ నెలకొల్పవద్దని
## అదనపు కలెక్టర్‌కు వినతి

**మోత్కూరు ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఉన్న దేవాదయ భూమిలో ఏలాంటి సోలార్ పవర్ ప్లాంట్ నెలకొల్పదని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి కు మాజీ సర్పంచ్ చేతరాశి



అంజయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ భూములైన దేవాదాయ స్థలాలలో ఏటువంటి నిర్మాణాలు చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటలకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):** ఎండిన వరి పంటకు ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం రోజున ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం గ్రామంలో చిక్కిరి రవి అనే రైతు వరి పొలాన్ని సిపిఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ తాను ఏడెకరాలు నాటేస్తే బోర్ లో నీళ్లు అడుగంటి పోవడంతో వరి చేనుకు నీళ్లు అందక మూడు ఎకరాల వరి పంట ఎండిపోయిందని అన్నారు. తక్షణమే రైతుల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగా రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. సరైన సమయంలో రైతు భరోసా డబ్బులు రాకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తెచ్చి పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే తీరా చేతికొచ్చి సమయానికి పంట ఎండిపోయిందని వాపోయారు. వారం, పది రోజుల్లో వరి కోతలు ప్రారంభమవుతున్న దాన్ని దృష్టిలో



పెట్టుకొని ప్రభుత్వ అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సంగపాక మారయ్య, ఏపూరి బుగ్గరాములు, మల్లెల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి సోమవారం 24 :** గణనియంగా గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ 2025 సుద్దాల గ్రామ బస్టాండ్ ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరణ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామ ఆవరణంలో గౌడ జన హక్కుల నూతన క్యాలెండర్ 2025 సుద్దాల గ్రామ ఆవరణలో అవిస్కరణ చేయడం జరిగింది అదేవిధంగా మాజీ కో ఆప్షన్ మాట్లాడుతూ బిసిల ఐక్యతకు అందరు సహకరించదుకు అందరు ముందుండాలన్నారు.

మంచి కార్యక్రమాలు చేసేందుకు ప్రాణాలిక రూపొందించామని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ



ఆలేరు నియోజకవర్గ యూత్ సీనియర్ నాయకులు జంపాల సోమన్న, యాదాద్రి జిల్లా జై గౌడ్ నాయకులు బత్తిని మహేష్ గౌడ్,ఎర్ర బాను,మల్లయ్య,నర్సింహ, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యుడై ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన అమరవాది
## లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయాలి

- **11 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఏం చేశాడో చెప్పాలి**
- **30 లక్షల మంది ఆర్యవైశ్యుల్లో 1000 మంది ఓటర్లతో గెలిచే గెలుపు గెలుపేనా...??**
- **అమరవాది లక్ష్మీనారాయణతో ఆర్యవైశ్యులు ఎంతో నష్టపోయారు**
- **సూర్యాపేట పోలీస్ స్టేషన్లో లక్ష్మీనారాయణపై ఫిర్యాదు చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు**

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** ఆర్యవైశ్యుడై ఉండి బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతూ ఆర్యవైశ్య రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కొంతమంది ఆర్యవైశ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన ఆర్యవైశ్య తనకు తెలిసిన వారు, బంధువులకు ఓట్లు నమోదు చేయించి వారి ఓట్లతోనే గెలవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉంటే 1000 మంది ఓటర్లు ఉండడం ఏమిటని, ఆ ఓట్లతో గెలిచే గెలుపు గెలుపేనా అన్నారు. సూర్యాపేట మున్సిపల్ స్థానం జనరల్ కాగా మన ఆర్యవైశ్యుడికి చైర్మన్ పదవి ఇస్తామని ఇవ్వకుంటే ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. 11 సంవత్సరాలుగా ఆయన అధ్యక్ష పాలనలో ఆర్యవైశ్యులంతా వెనుకబడ్డారని, విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, రిజర్వేషన్లు లేవని, ఉన్న దగ్గర అన్యాయం జరుగుతుందని, విలువ లేకుండా పోయిందన్నారు. ఆర్యవైశ్యులను గ్రూపులుగా విభజించి, సిట్టింగులు వేయించి గెలవాలనుకోవడం దుర్మార్గమని, ఇప్పటికైనా ప్రతి ఆర్యవైశ్యుడికి ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా సక్రమంగా బరిలో నిలిచి గెలవాలన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా



సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయాలని జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు సూర్యాపేట పోలీస్ స్టేషన్ లో పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఇమ్మడి సోమ నరసయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యులు ముసలివారు, వెదవలు సోషల్ మీడియాలో మాట్లాడుతున్నారు అని సంభోదించడం సరికాదన్నారు. ఆర్యవైశ్యుడై ఉండి ఆర్యవైశ్యులను కించపరచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 11 ఏళ్లు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉన్న అమరవాది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఆర్యవైశ్యులకు సమస్యలు వస్తే రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన స్పందించకపోతే ఎవరి దగ్గరకు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11 ఏళ్లు అధ్యక్షుడిగా ఉండి మాజీ అధ్యక్షులు మీలా వంశీ మాట్లాడుతూ ఇప్పటికీ 11 సార్లు అధ్యక్ష పదవిలో అమరవాది లక్ష్మీనారాయణ ఉన్నారని, ఆయన వల్ల ఆర్యవైశ్యులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. పైగా ఈసారి ఎన్నికల ప్రచారంలో ఆర్యవైశ్యులను దుర్భాషలాడడం దారుణమని, ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి 11 సంవత్సరాలుగా ఆయన ఏం చేశారో చెప్పకుండా తోటి ఆర్యవైశ్యులను దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాష్ట్రంలోని జిల్లాల్లో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై లక్ష్మీనారాయణకు పట్టింపు లేదని, సమస్యల పరిష్కారం కు ఒక ప్రణాళిక తయారు చేసింది లేదన్నారు. అమరవాది లక్ష్మి నారాయణ వ్యాఖ్యలను ఆర్యవైశ్యులమంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గుండా శ్రీధర్, చింత వెంకన్న, యామ సంతోష్, మహంకాళి శివ, తల్లాడ కృష్ణమూర్తి, మాద్గుల శంకర్, కొత్త వెంకటేశ్వర్లు, కర్నాటి వంశీ, కొత్త వెంకన్న, వంగవీటి రమేష్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.




### స్నేహితుడి కుటుంబానికి
## ఆర్థిక సహాయం

**భూధాన్ పోచంపల్లి ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** 1992-93 సంవత్సరం ఎస్ ఎస్ సి (జడ్పీహెచ్ఎస్ పోచంపల్లి) బ్యాచ్ చెందిన ఆకుల మోహన్ మెహర్ నగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాల్యమిత్రులు మృతుడి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి తని కుటుంబానికి 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు గ్రూప్ గౌరవాధ్యక్షుడు సురికంటి జంగారెడ్డి, గౌరవ సలహాదారుడు కాసుల నరసింహ, అధ్యక్షుడు మైల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి యాట సత్యనారాయణ ,కోశాధికారి దోర్నాల గణేష్, గోకుల మోహన్ రెడ్డి, బొక్క భగవంతు రెడ్డి, గుద్దేటి నరసింహ, మేకల పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు పంపిణి

**వలిగొండ ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):** మండలంలోని గోల్నేపల్లి గ్రామానికి చెందిన అవుశెట్టి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ



నిధి నుండి ముందస్తుగా మంజూరు అయిన 1లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును సోమవారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, గంగాపురం దైవాధీనం, రాంబాబు, చిన్నంశెట్టి మధు, మైల అంజయ్య, పల్లెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని చర్చి
## నిర్మాణం నిలిపివేయాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు యేల్లంల శ్రీధర్ రెడ్డి**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో దుర్గామాత ఆలయానికి ఎదురుగా ఎలాంటి అనుమతులు



లేకుండా నిర్మిస్తున్న చర్చి నిర్మాణం వెంటనే నిలిపివేయాలనీ భారతీయ జనతా పార్టీ మూటకొండూరు మండల శాఖ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు.

ఈ మేరకు బీజేపీ నాయకులతో కలిసి చర్చి అక్రమ నిర్మాణం ఆపి వేయాలని మండల తాసిల్దర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జై హనుమాన్ రెడ్డి ,జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి , పీసరి తిరుమల్ రెడ్డి , చిర్ర రవీందర్ ,పల్ల జితేందర్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్,నిజామాబాద్,అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ
## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించాలి

**బీసీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలే రాష్ట్ర రాజకీయాలను శాసించాలి : లింగంగౌడ్**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగాబీసీ అభ్యర్థులను బీసీలంత సంఘటితమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాల అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో పార్టీలకు అతీతంగా ఉపాద్యాయులంతా ఐక్యంగా ఉండాలని జాజుల పిలుపునిచ్చారు.కరీంనగర్, నిజామా





బాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న విద్యావేత్త మల్క కొమురయ్య ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మల్క కొమురయ్యలు గెలుపు బీసీ రాజకీయాలకు పెద్ద మలుపు అని అన్నారు. కొమరయ్య గెలుపు బీసీ సమాజం గెలుపుగా భావించాలని, బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని లింగంగౌడ్ బీసీలకు విజ్ఞప్తి చేశారు.






## చెరువుగట్టు శ్రీ పార్వతి జల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ చామల, ఎమ్మెల్యే వేముల

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24(వార్త వేదిక సూర్య):
నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏబీవీపీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా రాగిఫణి హనుమాన్, మోహన్ సాయి.

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య):
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నక్కల జానారెడ్డి నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. లియూనివర్సిటీ అధ్యక్షునిగా (పీజీ మ్యాథమెటిక్స్ మొదటి సంవత్సరం చదువుతున్న) రాగిఫణి హనుమాన్ చారి, మరియు కార్యదర్శిగా (ఐఎంబిఏ తృతీయ సంవత్సరం చదువుతున్న) మోహన్ సాయిను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ ABVP యొక్క పనిని యూనివర్సిటీలో మరింత పెంచి,యూనివర్సిటీ లో నెలకొని ఉన్న విద్యా రంగా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తామని అన్నారు. మాపై నమ్మకం ఉంచి ఈ ఎన్నికకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.





## దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

### పిల్లలమర్రి శివాలయ అభివృద్ధికి చల్లా లక్ష్మికాంత్ రూ 40 వేలు వితరణ

### మహాదేవ నామేశ్వరాలయంలో పూర్తయిన రెయిలింగ్ పనులు

నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 24.(వార్త వేదిక సూర్య):
పిల్లలమర్రి చారిత్రక దేవాలయాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ

జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ పిల్లల మర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మారేడు చెట్టు చుట్టూ రూ.40 వేల వ్యయంతో రెయిలింగ్ పనులు చేయించారు. సోమవారం పూర్తయిన పనులను చల్లా లక్ష్మీకాంత్ శృతి దంపతులు పరిశీ లించి త్రికూటాలయంలో శివయ్యకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి వారిని సన్మానించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే అధికారులు పరిష్కరించారు

### - జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్లగొండ జిల్లా బ్యూరో . ఫిబ్రవరి 24 (వార్త వేదిక సూర్య): ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులను సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా, మండల ,గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. ముఖ్యంగా వెంటనే పరిష్కారం అయ్యే వాటికి తక్షణ పరిష్కారం చూపించాలని, పై స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఇదే విధంగా మండల ,గ్రామస్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారం చేసినట్లయితే జిల్లాలోని పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం (67 )మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ కు, జిల్లా అధికారులకు సమర్పించారు.

ఈ సోమవారం వ్యక్తిగత అంశాలు, రెవెన్యూ ,భూములకు సంబంధించిన అంశాలకు సంబంధించిన వాటిపై ఫిర్యాదులు ఉన్నాయి.

ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.





# శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం ప్రమాదంలో క్షణక్షణం ఉత్కంఠ

## అహర్నిశలు తీవ్రంగా శ్రమిస్తున్న ఇండియన్ రెస్క్యూ టీం - శమకు అడ్డంకిగా మారిన బురదనీరు, మట్టి

నల్లగొండ జిల్లా బ్యూరో , ఫిబ్రవరి24, (వార్త వేదిక సూర్య):
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ క వర్గం లోని శ్రీశైలం ఎడమ కాలువ టన్నెల్, ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాద ఘటన బాధిత కుటుంబాల లోక్షణక్షణంఉత్కంఠను రేపుతోంది.. ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని కాపాడే ప్రయత్నాలు ముమ్మరంగాకొన సాగుతున్న చర్యలు పెద్ద ఎత్తున టన్నెల్లో చేరిన బురద.. నీరు అడ్డంకి గా మారుతున్నాయి. దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీ సీ పనులలో భాగంగా శనివారం ఉదయం పనులు చేసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్తో వెళ్లిన 52 మంది సిబ్బంది వెళ్లి పనులు ప్రారంభించే క్రమములో ఒక్కసారిగా టన్నెల్ కూలడం,46మంది కార్మికులుతప్పించుకుని బయటకు రాగామరోముగ్గురి కిస్వల్పగాయాలపాలై మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ కు తరలి వెళ్ళగా.. మరో ఎనిమిది మంది ఉద్యోగులు, కార్మికులు టన్నెల్లో చిక్కుకుపోయిన విషయంపాఠకులకు విధితమే, అందులోచిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నాలను

ప్రారంభించారు. శనివారం రాత్రి పొద్దుపోయేవరకూ సహాయ కార్య క్రమాలనుచేపట్టినాప్రయోజనంలేకపోయింది. ఆదివారం ఉదయంఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బలగాలు, భారత సైన్యం, సింగరేణి రిస్క్యూటీంమొత్తం 400 మందికిపైగా సభ్యులు సహాయ కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. ప్రమాదసంఘటనలో వంద మీటర్ల దూరం వరకూ పెద్దఎత్తునబురదనీరు వచ్చి చేరడం, ఇతర కారణాలతో సంఘటనా స్థలం వద్దకు వెళ్లలేక పోయారు. అక్కడే టీబీఎ మిషన్ కూడా ఉన్న కారణంగా సహాయ కార్యక్రమాలు ముందుకుసాగలేదు. దీనితో మంత్రి జూపల్లి వెను దిరిగి పరిస్థితులను అధికారు లతోనూ నిపుణులతోచర్చించారు. నిరం తరం ఆదివారం రాత్రి కూడా సహాయక చర్యలుకొన సాగింపుగా ప్రయత్నం అయినా అందర్లో బాధిత కుటుంబాలలోక్షణక్షణం ఉత్కంఠ

ఎనిమిది మంది ఆచూకీ కోసం రెస్క్యూటీం వీ రోచితపోరాటం చేస్తున్నారు. టన్నెల్‌లో ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

పర్యవేక్షిస్తున్న తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యే,అధికారులు ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటన అణు క్షణంఉత్కంఠ ను రేపుతోంది. ప్రమాదంలోచిక్కుకుపోయిన వారిని కాపాడేప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి పెద్ద ఎత్తున టన్నెల్ లోచేరిన బురద నీరు ఆటంకాలుగా మారుతున్నాయి. దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బీసీ పనులలో భాగంగా శనివారం ఉదయం పనులు చేసేందుకు టన్నల్ బోరింగ్ మిషన్ తో వెళ్లిన 52మంది సిబ్బంది వెళ్లి పనులు ప్రారంభించే క్రమములో ఒక్కసారిగా టన్నెల్ కూలడం, 46మంది కార్మికులు తప్పించుకుని బయటకు రాగా..

### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు..

ఆదివారం రాత్రి 10:30 గంటల తర్వాత రెస్క్యూ టీం సభ్యులు మరోసారి సహాయ కార్యక్రమాల కోసం టన్నెల్లోకి వెళ్లారు. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వారి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. టీబీఎన్ ను, బురద, నీటిని తొలగించడం సాధ్యం కాకుంటే పక్కనుంచి ఏర్పాట్లు చేసుకునే విధంగా రెస్క్యూ టీం సభ్యులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ సహాయ కార్యక్రమాలను మరింత ముమ్మరంగా నిర్వహిం చేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మంత్రులు జూపల్లి, ఉత్తం కుమార్‌లు తెలిపారు.

మరో ముగ్గురు స్వల్ప గాయాలపాలై మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ వెళ్ళగా.. మరో ఎనిమిది మంది ఉద్యోగులు.. కార్మికులు టన్నెల్ లో చిక్కుకుపోయిన విషయము పాఠకులకు విధితమే.. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మంత్రులు ఉత్తంకు మార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఈ రోజు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితులను తెలుసుకొని.. ట న్నెల్లో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నాలను ప్రారంభించారు. శనివారం పొద్దుపోయే వరకు సహాయ కార్యక్రమాలను చేపట్టిన.. ప్రయోజనం లేకపోయింది. ఆదివారం ఉదయం ఎన్ డి ఆర్ ఎఫ్. ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలు, భారత సైన్యం, సింగరేణి రిస్కూటీం మొత్తం 400 మందికిపైగా రిస్కీ టీముల సభ్యులు సహాయ కార్యక్రమాలలో నిమగ్నం అయ్యారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివిధ శాఖల అధికారులతో సమావేశమై. 8 మందిని కాపాడే అంశాలపై చర్చించారు. అనంతరం సహాయ కార్యక్రమాల నిర్వహణ కోసం రెస్క్యూ టీం సభ్యులతో పాటు రాష్ట్ర ఎక్సైజ్. పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రమాద స్థలం వద్దకు చేవెందుకు వెళ్లారు. ప్రమాద సంఘటన వంద మీటర్ల దూరం వరకు పెద్ద ఎత్తున బురద.. నీరు వచ్చి చేరి ఉండడం తదితర కారణాలవల్ల సంఘటన స్థలం వద్దకు వెళ్లలేక పోయారు. అక్కడే టిబిఎం మిషన్ కూడా ఉన్న కారణంగా సహాయ కార్యక్ర మాలు ముందుకు సాగలేదు. దీనితో మంత్రి జూపల్లి వెనుదిరిగి. పరిస్థితులను అధికారులతోనూ.. నిపుణు లతో చర్చించారు.

### సన్నగిల్లుతున్న ఆశలు..

ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది సిబ్బంది. కార్మికుల ప్రాణాలపై అందరిలో ఆశలు సన్నగిల్లుతు న్నాయి. సంఘటన జరిగిన సమయంలో టన్నెల్ బోరింగ్ ముందు ఉన్న ఎనిమిది మంది బయటకు రాలేకపోవడంతో వారిని కాపాడే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కానీ, అక్కడ ఉన్న పరిస్థితులు.. తదితర వివరాల కారణంగా వారు విగత జీవులుగా మారి ఉన్నారనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి. అయినా సహాయ కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు..

### భారీగా చేరిన సహాయబృందాలు..

శనివారం సంఘటన జరిగిన వెంటనే సింగరేణి, హైదరాబాద్, విజయవాడల నుంచి రెస్క్యూ టీంలు వచ్చిన సంగతి పాఠకులకు విధితమే. ఆర్మీ నేవీ, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఇతర ఏజెన్సీలు దాదాపు 400 మంది సంఘటనా స్థలానికి చేరుకొని సహాయ కార్యక్ర మాలలో పాల్గొంటున్నారు. రాత్రి పగలు అన్న తేడాలు లేకుండా సహాయ కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు. సహాయ కార్యక్రమాల నిర్వహణలో ఎటు వంటి నిర్లక్ష్యం లేకుండా పనులు జరిగేలా రాష్ట్ర మంత్రులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. శనివా రం రాత్రి నుండి ఆరంభమైన సహాయ కార్యక్రమాలు ఆదివారం ఉదయం నుండి రాత్రి మొత్తం కొనసాగుతూనే ఉంది. సోమవారం మధ్యాహ్నం తర్వాత గాని సహాయ కార్యక్రమాలు ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# మార్చిలో నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ.
- జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24. (వార్తా వేదిక సూర్య):
మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులతో కోరారు.

సోమవారం అయన తన చాంబర్లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ,మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఆయన తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగనున్నాయి.

నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 28722 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 18666 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదవ తరగతి పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలు,3 ప్రైవేటు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు . ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టిఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.

డిప్యూటీ తాసిల్దార్లను పదవ తరగతి పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్ ,పదవ తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్ కాపీ ,మాల్ ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ఫోన్ అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, విద్యు త్ ,మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, సమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మరణానంతర నేత్రదానంపై నల్గొండలో పెరుగుతున్న అవగాహన.. సహకరిస్తున్న ప్రజలు

నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):
నల్గొండ పట్టణం శివరాం నగర్ నివాసితులైన వెంపటి వినయ్ (20), %లా/శీ% జగన్ ఆదివారం స్వర్గస్తు లైనారు .విషయం తెలిసిన వెంటనే వీరి కుటుంబ సభ్యులను తండ్రి జగన్, తల్లి సంధ్య, పెద్దనాన్న దశరథ, బంధువులు రవి, శ్రీనివాస్ కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్ లను సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యతను వివరించడంతో అందరూ అంగీకరించారు.

లయన్స్ క్లబ్ ఐ డొనేషన్ సెంటర్ కు చెందిన కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ జానీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు , చైర్మన్ అడ్వకేట్ కేవీ ప్రసాద్ వీరి ఇంటి వద్దకు వచ్చి నేత్రదానాన్ని సేకరించారు.

మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని ఒకవేళ పార్థీవ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంటే 12 నుంచి 15 గంటలలోగా నేత దానం చేయించ వచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్ష సిద్ధి లభిస్తుందని “వాల్మీకి రామాయణం, అయోధ్య కాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43” లో, అలానే అన్ని మత గ్రంథాలలో కూడా వ్రాయబడి ఉందని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ నెంబర్ 9948143299 నందు సంప్రదించవచ్చని కోరారు.

తమ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆగష్టు 1నుండి ఇప్పటివరకు 81 మంది పార్థివ దేహాల నుండి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో, 162 కార్నియాలను సేకరించామని వీటి ద్వారా 162 మంది కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదించడం జరిగినదని డా హరనాథ్ తెలిపారు.

సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ లయన్ శైలజ మాట్లాడుతూ ప్రస్తుతము ఉన్న సమాచారం ప్రకారం భారతదేశం లో 75 లక్షల నుండి 95 లక్షల మంది అంధులు ఉంటే, వీరిలో 13 లక్షల నుండి 15 లక్షల మంది కార్నియా అను కంటి పోర లేకపోవడం వల్ల అంధులు గా వున్నారని, అయితే ప్రస్తుతము మనం దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 45987 కంటి పొరలను సేకరించి కంటి చూపు తెప్పించగలుతున్నామని, కానీ ప్రతీ సంవత్సరం కొత్తగా 28409 మంది కార్నియా అంధత్వం తో రిజిస్టర్ అవుతున్నారని అందుకే నేత్రదాన ఉద్యమం మరింత ప్రచారం చేయాలని తెలిపారు.

మేనేజర్, డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటి పొరలను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కార్నినా ట్రాన్సప్లాంటేషన్ ఆపరేషన్ చేయించి, ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు.నల్గొండ చుట్టుపక్కల ప్రాంతాలలో కార్నియా మార్పిడి శాస్త్ర చికిత్స అవసరమైన



వారు తమను సంప్రదించవచ్చునని ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ కేవీ ప్రసాద్ తెలిపారు.నేత్రదానం చేసినవారికి పార్థీవ దేహాన్ని ఉంచే ఫ్రీజర్ బాక్స్, పేషంట్లకు అవసరమైన అంబులెన్స్ ను ఎల్ వి సేవా సమితి ద్వారా పూర్తి ఉచితంగా అందజేస్తున్నామని లయన్ ఎల్ వి కుమార్ తెలిపారు.

లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ప్రజల శంకర్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామొర యాదయ్య, డా అనిత రాణి, డా ప్రవీణ్ , డా రమేష్, గోలి అమరేందర్ రెడ్డి ఇతర సభ్యులు నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందించారు.

# గ్లోబల్ ఆడియెన్స్ కోసం యష్ 'టాక్సిక్'



భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు. గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ..'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుం దని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. కరణ గత ఏడాది ఆగష్టులో ప్రారంభమైంది. ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో అత్యంత భారీ ఖర్చుతో నిర్మించిన చిత్రాల్లో టాక్సిక్ ఒకటిగా నిలవనుంది.

## భట్టి చేతుల మీదుగా మల్లేశం

మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు



రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. "23" కి సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, మార్క్ కె రాబిన్ సంగీతం అందించారు. స్పెషల్ స్క్రీనింగ్ సందర్భంగా, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఈ చిత్రం సున్నితమైన, ఆలోచింపజేసే సంఘటనల చిత్రీకరరించిన తీరుని చూసి చలించిపోయారు. అర్థవంతమైన సంభాషణను ప్రేరేపించే సామర్థ్యాన్ని గుర్తించి, కళాత్మక నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. డిప్యూటీ సీఎం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ మంటల్లో చిక్కుకున్న బస్సును, మంటల్లో చిక్కుకున్న వ్యక్తులను, ప్రాణాల కోసం తీవ్రంగా పరిగెత్తుతున్న ప్రజలను చూపిస్తుంది. ఇది గోనె సంచులలో బంధించబడిన వ్యక్తులను కూడా చూపిస్తోంది.


## 'గార్డ్ - రివెంజ్ ఫర్ లవ్'
# థియేట్రికల్ ట్రైలర్

అను ప్రొడక్షన్స్‌లో విరాజ్ రెడ్డి చీలం కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం థ్రిల్లింగ్ హారర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఈ మూవీ ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్, పాటలతో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

తాజాగా గార్డ్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. 12 మంది టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. నటుడు శ్రీకాంత్, సుధీర్ బాబు, నిఖిల్ సిద్ధార్థ్, థమన్, ఓంకార్, తరుణ్, సుశాంత్, ఆది, అశ్విన్ బాబు, సన్నీ వీజే, సామ్రాట్, ప్రిన్స్ ఇలా అందరూ తమ తమ సోషల్ మీడియా ఖాతాలా ద్వారా ఈ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మిస్టీరియస్ యాక్షన్‌తో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. విరాజ్ రెడ్డి చీలం ఈ చిత్రంలో యాక్షన్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల సీన్లలో అదరగొట్టేశాడని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో యూత్‌ను ఆకట్టుకునే అంశాలెన్నో ఉన్నాయని తెలుస్తోంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, యాక్షన్ మూమెంట్స్‌తో ఓ అద్భుతమై హారర్ ఎంటర్‌టైనర్‌గా గార్డ్ రాబోతోంది. మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ గ్లామర్ పార్ట్, ఫ్రెండ్ క్యారెక్టర్‌తో చేయించిన కామెడీ ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో హైలెట్ అవుతున్నాయి. మంచి విజువల్స్‌తో పాటు చిల్లింగ్



బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసినట్టు అయింది.




# 'కొల్లగొట్టినాదిరో' 'హరి హర వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి' గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండవ గీతం విడుదలైంది. 'హరి హర వీర మల్లు' నుంచి రెండవ గీతంగా విడుదలైన 'కొల్లగొట్టినాదిరో' పాట అద్భుతంగా ఉంది. ఈ గీతం సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్ళింది. పాట ప్రారంభం నుంచి ముగింపు వరకు.. ఎంతో వినసొంపుగా, శ్రోతలను కట్టిపడేసేలా సాగింది. ఇక పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్ లిరికల్ వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ సరసన జంటగా నటించిన నిధి అగర్వాల్ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. తెరపై ఈ జోడి చూడముచ్చటగా ఉంది. అలాగే ఈ పాటలో అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ మెరిసి తమ నృత్యంతో అదనపు ఆకర్షణగా నిలిచారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన 'కొల్లగొట్టినాదిరో' గీతం సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేస్తోంది. బహుళ భాషల్లో విడుదలైన ఈ గీతాన్ని ప్రతిభగల గాయనీ గాయకులు మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల, ఐరా ఉడిపి, మోహన భోగరాజు, వైష్ణవి కన్నన్, సుదీప్ కుమార్, అరుణ మేరీ ఆలపించి పాటకు మరింత మాధుర్యం తీసుకొచ్చారు.

## 'పెళ్లి కాని ప్రసా'ద్ ఫస్ట్ లుక్

సప్తగిరి హీరోగా అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వంలో ఓ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. ఈ చిత్రాన్ని విజన్ గ్రూప్ కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్నారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (%వాఎజ%) విడుదల చేస్తుంది. టైటిల్, ఫస్ట్ లుక్ తో సహా ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను మేకర్స్ రివిల్ చేశారు. ఈ సినిమా పెళ్లి కాని ప్రసాద్ అనే టైటిల్ పెట్టారు. ఇది ఐకానిక్ బ్లాక్‌బస్టర్ మల్లీశ్వరిలో విక్టరీ వెంకటేష్ క్యారెక్టర్ ని గుర్తు చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ సప్తగిరి పాత్ర హ్యూమర్ నేచర్ ని హైలైట్ చేస్తూ డిఫరెంట్ ఎక్స్ ప్రెస్షన్స్ ని ప్రెజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ హిలేరియస్ డిజైన్ ఈ చిత్రం హై ఎంటర్టైన్మెంట్ తో ఉంటుందని సూచిస్తుంది.





## గ్లామరస్ కిల్లర్ అంజలి

టాలీవుడ్ అందాల తార అంజలి మరోసారి తన గ్లామర్ లుక్ తో నెట్టింట హీటెక్కించింది. సినిమాల్లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ తెలుగమ్మాయి, తాజాగా తన స్టన్నింగ్ ఫోటోషూట్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో అంజలి చూపించిన గ్లామరస్ లుక్ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో అంజలి నీలిరంగపు డిజైనర్ బ్రా అలాగే డీప్ స్లిట్ గల డ్రెస్‌లో కనిపిస్తూ తన అందాన్ని మరింత హైలైట్ చేసింది. స్టైలిష్ వేర్‌లో కనిపించిన ఆమె, మాస్ క్లాస్ ప్రేక్షకులను ఒకేసారి ఆకర్షించగలిగే విధంగా తన హావభావాలను ప్రదర్శించింది. ఆమె కళ్ళలో కనిపించే భావాలు, సింపుల్ మెక్‌అప్ కర్లీ హెయిర్ స్టైల్ ఆమె లుక్‌కు మరింత గ్లామర్‌ని జోడించాయి. ఈ ఫోటోలకు "క్యాచ్ ది వైబ్" అంటూ క్యాప్షన్ ఇచ్చిన అంజలి, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ స్టైలిస్ట్ మనోగ్న గోల్లపూడి ఈ లుక్‌కు స్టైలింగ్ చేయగా, ఆహిలా ఖాన్ డిజైన్ చేసిన అవుట్‌ఫిట్‌లో ఆమె మరింత అందంగా కనిపించింది. జ్యువెల్స్ ఎంపిక, లైట్ మేకప్ ఆమెను ఒక అందమైన డివా లా మార్చేశాయి. అంజలి నటనా పరంగా సినిమాలు తగ్గించినా, సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన అందం, స్టైల్ తో ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తోంది. ఇటీవల 'గేమ్ చేంజర్' సినిమాతో ఫ్యాన్స్‌ను అలరించిన ఆమె, వెబ్ సిరీస్‌లలోనూ తళుక్కు మంటోంది. ఈ తాజా ఫోటోషూట్, ఆమెను మరోసారి ట్రెండింగ్‌లోకి తెచ్చింది.

# కామెడీ హిలేరియస్ ఫ్యామిలీ ఎమోషన్ ఎంటర్‌టైన్‌మెంట్ 'మజాకా'- నిర్మాత రాజేష్ దండా



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి తర్వాత మీ నుంచి వస్తున్న 'మజాకా'పై మీ అంచనాలు ఏమిటి ?**

ఒక డిఫరెంట్ సినిమా చేయాలని బచ్చలమల్లి చేశాను. మజాకా మంచి ఎంటర్ టైనర్. ఫ్యామిలీ సినిమా. డైరెక్టర్ త్రినాధ్ రావు, రైటర్ ప్రసన్న స్టయిల్ లో వుండే మాస్ ఎంటర్ టైనర్. ఇకపై కూడా మంచి ఎంటర్టైన్మెంట్ వున్న సినిమాలనే చేస్తాను.

**మజాకా పాటలు ట్రైలర్ పెద్ద గ్యాప్ లేకుండా రిలీజ్ చేశారు కదా.. దీని వలన రీచ్ కి ఏమైనా ఇబ్బంది ఉందా?**

టీజర్ ముందే రిలీజ్ చేశాం. అది జనాల్లో వుంది. ట్రైలర్ కి కంటే ముందు సోమ్మసిల్లి పాట రిలీజ్ చేశాం, అది టాప్ ట్రెండింగ్ లో వుంది. మాకు రిలీజ్ డేట్ ముఖ్యం. దాని కోసం అందరం కష్టపడి పని చేశాం.

**లైవ్ షూటింగ్ ఇవ్వాలనే ఐడియా ఎవరిది ?**

అనిల్ గారిది. రిలీజ్ డేట్ కి తక్కువ టైం వుంది. ఏదైనా కొత్తగా ప్లాన్ చేయాలనుకున్నప్పుడు అనిల్ గారు ఆ ఆలోచన చెప్పారు. దానికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మజాకా పెయిడ్ ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారా ?**

ప్లానింగ్ లో వున్నాం. రేపు పెయిడ్ ప్రిమియర్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం.

**ఆల్రెడీ సినిమా చూసుంటారు కదా.. ఎలా అనిపిస్తోంది?**

ఖచ్చితంగా చాలా మంచి సినిమా అవుతుంది. మంచి ఎంటర్ టైన్మెంట్, ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా. ఇంటర్వెల్ కి మంచి ట్విస్ట్ వుంటుంది. అది సెకండ్ హాఫ్ ని ఎలా లీడ్ చేస్తోందో చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. సందీప్ రావు రమేష్ సీన్స్, సందీప్ రీతు లవ్ స్టోరీ, అలాగే రావు రమేష్ అన్షు ట్రాక్ కూడా చాలా బావుంటుంది. సందీప్ కి భైరవ కోన కంటే బెటర్ సినిమా అవుతుంది.

**ఈ సినిమా బిజినెస్ విషయంలో హ్యాపీగా వున్నారా ?**

చాలా హ్యాపీ. ఈ సినిమాని ప్రాఫిట్స్ లో రిలీజ్ చేస్తున్నాను. సందీప్ కిషన్ గారి కెరీర్ లో ఇది బిగ్గెస్ట్ రిలీజ్.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**